క్లుప్తంగా

కాశీ విశ్వేశ్వరునికి ప్రత్యేక పూజలు



స్వామివారికి లక్ష బిల్వార్చన చేసిన దృశ్యం

టి.నర్సాపురం: కార్తీక మాసం సందర్భంగా టి.నర్సాపురంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి కస్సం సర్వేశ్వరరావు దంపతుల పేరిట లక్ష బిల్వార్చన, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హోమం, గో పూజ నిర్వహించారు. అలాగే అమ్మవారికి సామూహిక కుంకుమార్చన చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు, వేద పండితులు రంగనాథ శర్మ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేశ్వరరావు దంపతులు మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో భారీగా భక్తులు పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం



దాతకు బాండ్‌ను అందజేస్తున్న ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఒక భక్తుడు శుక్రవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. హనుమాన్ జంక్షన్‌కు చెందిన తుమాటి కుమార షణ్ముఖ ముందుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాత కుటుంబానికి ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు విరాళం బాండ్ పత్రాన్ని అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బాలరాజు ఆదేశం

కుక్కునూరు: ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉప్పేరు పంచాయతీ పరిధిలోని పుల్లప్పగూడెం, రొట్టగుట్ట, ఆంబోతులగూడెం, రెడ్డిగూడెం, ఉప్పేరు గ్రామాల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కుంజా నాగేశ్వరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, గ్రామ కన్వీనర్ పరవా రామిరెడ్డి, గాడిద రామచంద్రం, ఆవుల బాలక్రిష్టారెడ్డి, రావు వినోద్, మాదిరాజు వెంకన్నబాబు, వార్డు మెంబర్లు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం: స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి దంపతుల ఆధ్వర్యాన ప్రధాన అర్చకుడు మిత్తిపాటి విశ్వనాథ శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 8 గంటలకు పంచామృత ఏకవార రుద్రాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని చిన్ని నాగేశ్వరరావు, నాగమణి దంపతులు, పీడీ సత్యనారాయణ, మహంకాళి దంపతులు, రాయుడు దంపతులు, దువ్వ రామకృష్ణ దర్శించుకున్నారు.

ముడిచెర్లలో కైశిక ద్వాదశి మహోత్సవం

లింగపాలెం: ముడిచెర్ల గ్రామంలో మంగళ కైశిక ద్వాదశి మహోత్సవం గ్రామస్తులు కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీమన్నారాయణుడు కార్తీక శుద్ధ ఏకాదశి నాడు యోగ నిద్రలోంచి మేల్కొన్న కారణంగా గ్రామంలో శుక్రవారం ద్వాదశి నాడు బ్రాహ్మీ ముహూర్తంలో ప్రథమ మేల్కొలుపు ఉత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో గత 10 ఏళ్లగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు, భక్తి ఆధ్యాత్మిక సేవా కేంద్రమైన భాగవత సదనం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావి రమాదేవి, కొండయ్య దంపతలతో శ్రీమన్నారాయణుడు పల్లకీ ఊరేగింపును ప్రారంభించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ల స్వాధీనం

పెదవేగి: కొప్పులవారిగూడెం సమీపంలో ఏడో మైలు వద్ద ఉన్న దాబాలో అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు. విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్‌కు వచ్చిన సమాచారం ఆధారంగా దాబాపై దాడి చేయగా గృహ అవసరాలకు వినియోగించే ఏడు గ్యాస్ బండలను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నామని రంజిత్‌కుమార్ తెలిపారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ బండల విలువ రూ.20,770 అని చెప్పారు. దాబా యజమాని, ద్వారకాతిరుమల మండలం దేవినేనివారిగూడెంనకు చెందిన చెరుకూరి మల్లికార్జునరావుపై 6ఏ, 71 చట్ట ప్రకారం కేసు నమోదు చేశామని ఆయన వివరించారు. తనిఖీలో సీఎస్ డీటీ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే పేదలకు మేలు

ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



కుక్కునూరు: మండలంలోని ఉప్పేరు సచివాలయం వద్ద జరిగిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



జంగారెడ్డిగూడెం: మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చింతలపూడి: మండలంలోని గణిజర్ల గ్రామంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



కామవరపుకోట: కళ్ళచెరువులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ



లింగపాలెం: అన్నపనేనివారి గూడెంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కుక్కునూరు: పేదలకు మంచి జరగాలంటే రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పేరు సచివాలయ పరిధిలో ×ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..₹ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ముందుగా పార్టీ జెండాను ఎగరవేశారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో బాలరాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎప్పుడు చూడని విధంగా 53 నెలల కాలంలో రెండు లక్షలకు పైగా ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో పేదల అభివృద్ధికి జగనన్న అవసరం అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాక చెప్పని వాటిని కూడా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. మరో 30 ఏళ్ల పాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉంటారన్నారు.వై వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక రూ.2.50 లక్షల కోట్లు డీబీడీ పద్ధతిలో నేరుగా ప్రజల ఖాతాలలో జమ చేశారన్నారు. అన్ని వర్గాలకు మేలు చేస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు.

నూతన సచివాలయ భవవనం ప్రారంభం

మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా జగనన్న గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. శుక్రవారం ఉప్పేరు పంచాయతీలో రూ.82 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలు ప్రతి చిన్న పనికి మండల కేంద్రానికి వెళ్లకుండా వారికి కావాల్సిన పనులు జరిగేలా ఏర్పాటు చేశారన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి

కామవరపుకోట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరుకుంటున్నారని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్, పార్టీ మండల కన్వీనర్ మిడత రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలో కళ్ళచెరువు గ్రామంలో ×ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..₹ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నొడు శ్రీదేవి సత్తిబాబు, పోలాసిగూడెం ఉప సర్పంచ్ రవి, పార్టీ నాయకులు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నే

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని సచివాలయం-1 పరిధి 25వ వార్డులో వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య అధ్యక్షతన పార్టీ సీనియర్ నాయకుడు బత్తిని చిన్న ఆధ్వర్యాన గురువారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 2వ వార్డులో ×వై ఏపీ నీడ్స్ జగన్₹ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చాలా బాగుందని, మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. పేదలందరికీ ఇళ్లు, అమ్మఒడి, నాడు - నేడు, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, పెన్షన్, జగనన్న గోరుముద్ద పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్ ఉగ్గం దుర్గాప్రసాద్, నెకూరి కిషోర్, అయినాల వెంకటరమణ మూర్తి, సంకు సురేష్, ఎల్‌వీఆర్, పార్టీ నాయకులు గోడపాటి రాధాకృష్ణ, గెద్దాడ శీను, పెసరగంటి త్రిమూర్తులు, మేకా సుబ్రహ్మణ్యం, కంచుమర్తి ప్రకాష్, గుబ్బల అబ్బాస్, పంది రాజా, మహమ్మద్ అఫీజ్, షేక్ అమీర్, ఉగ్గం సూరయ్య, నాగు, గోపి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

చింతలపూడి: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మండలంలోని గణిజర్ల గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ×వై ఏపీ నీడ్స్ జగన్₹ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, గృహసారథులు గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటూ మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని విన్నవించారు. ఈఓపీఆర్‌డీ విక్టర్‌బాబు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాంబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పథకాలు

లింగపాలెం: సంక్షేమ పథకాలు పారదర్శకంగా పేద ప్రజలకు చేరాలంటే మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహనరెడ్డి రావాలని వైస్ ఎంపీపీ మట్టా సురేష్ అన్నారు. అన్నపనేనివారి గూడెంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ డి.రవీంద్ర ఆధ్వర్యాన నిర్వహించిన ×వై ఏపీ నీడ్స్ జగన్₹ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా జగనన్న అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేసిన ఘనత జగనన్నదేనన్నారు. భావితరాల భవిష్యత్ కోసం మరలా జగనన్ననే ఎన్నుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని తెలుపుతూ ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, పార్టీ నాయకుడు ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ అన్నపనేని శాంతరావు, పాశ్చానగరం సర్పంచ్ టి.మోహనరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ కె.రామకృష్ణ, కె.గోకవరం సచివాలయ కన్వీనర్ మందలపు నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ హయాంలోనే అభివృద్ధి



టి.నర్సాపురం: బొర్రంపాలెంలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీటీసీ సామంతపూడి



జంగారెడ్డిగూడెం: 5వ సచివాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

టి.నర్సాపురం: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సాధ్యమని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అన్నారు. బొర్రంపాలెం సచివాలయం 1 పరిధిలో శుక్రవారం ×వై ఏపీ నీడ్స్ జగన్₹ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ బొర్రంపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. గ్రామంలో రోడ్డు విస్తరణ, డ్రెయినేజీల నిర్మాణం చేశామన్నారు. టీడీపీ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. బొర్రంపాలెం సచివాలయం 1 పరిధిలో రూ.24 కోట్లు విలువ గల సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు గత నాలుగున్నరేళ్లలో అందించినట్లు వివరించారు. అనంతరం పల్లెకు పోదాం కార్యక్రమం చేపట్టి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల కన్వీనర్ శ్రీను రాజు, మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్‌బాబు, సర్పంచ్ కె.వెంకటేశ్వరమ్మ, పడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా సీఎం జగన్

జంగారెడ్డిగూడెం: అభివృద్ధికి అసలైన చిరునామాగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెం 5వ సచివాలయం పరిధిలో శుక్రవారం ×వై ఏపీ నీడ్స్ జగన్₹ కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల వైఫల్యాలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన అన్ని చర్యలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిపాలనను ప్రజలకు చేరువ చేసి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. సచివాలయాల ద్వారా గ్రామాల్లోనే పాలన అందిస్తున్నారన్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు అన్ని రకాల వ్యవసాయ సేవలు అందితున్నాయని తెలిపారు. అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే రాబోయే రోజుల్లో కూడా సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఉండాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముప్పడి వీరాంజనేయులు, పార్టీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య, కౌన్సిలర్ పీపీఎస్ చంద్రరావు తాతకుంట్ల నాగ వెంకటలక్ష్మి, జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు, జిల్లా జేసీఎస్ కన్వీనర్ చింత అనిల్ కుమార్ గౌడ్, చింతలపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తాతకుంట్ల రవి, కౌన్సిలర్లు అయినాల వెంకటరమణ మూర్తి, సంకు సురేష్, ఉగ్గం దుర్గాప్రసాద్, ఆర్‌ఎంబీ విభాగ జిల్లా కన్వీనర్ కటారి రాంబాబు, సచివాలయ కన్వీనర్ సాబోలు రవి, పార్టీ నాయకులు బత్తిన చిన్న, గెద్దాడ శ్రీను, గోడపాటి రాధాకృష్ణ, చిప్పాడ వెంకన్న, కంచర్ల విష్ణు, మానికల బ్రహ్మనందం, పంది రాజా, షేక్ అమీర్ పాల్గొన్నారు.

కులగణన సర్వేలో ఉద్యోగులే కీలకం



మాట్లాడుతున్న ఎంపీడీవో ఆశీర్వాదం

లింగపాలెం: సమగ్ర కులగణనలో ఉద్యోగులే కీలకమని ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం, తహసీల్దార్ మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కులగణన సర్వేపై గ్రామ సర్పంచ్‌లు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్ మాట్లాడుతూ కులగణనలో భాగంగా కుటుంబ సభ్యుల ప్రాథమిక సమాచారంలో జిల్లా, మండల, గ్రామం వివరాలు, గృహ ద్వితీయ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఇంటికి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. సర్వేపై ముందుగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని, సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

రేచర్లలో రైతుల ఆందోళన



గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు అడ్డుకున్న రైతులు

చింతలపూడి: మండలంలోని రేచర్ల గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేలో సర్వీసు రోడ్లు నిర్మించాలని కోరుతూ గ్రామస్తులు, రైతులు హైవే పనులను అడ్డుకున్నారు. శుక్రవారం హైవే పనుల నిమిత్తం వచ్చిన టిప్పర్ లారీలను గ్రామంలో నిలుపుదల చేసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవే వల్ల తాము పొలాలకు వెళ్లాలంటే రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రీన్‌ఫీల్డ్ అథారిటీ ముందుగా సర్వీసు రోడ్డును నిర్మించి ఆ తరువాత హైవే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ డాక్టర్ రాంబాబు నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. రైతుల సమస్యలు తెలుసుకుని గ్రీన్‌ఫీల్డ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. త్వరలోనే రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గ్రీన్‌ఫీల్డ్ అధికారులు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

రైతన్నలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

దెందులూరు : అకాల వర్షాల వల్ల రైతులకు నష్టం జరిగిందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అండగా ఉన్నారని ఏ విధమైన నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం దెందులూరు, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే రైతులతో మాట్లాడారు. అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం తడిచినా, మొలకెత్తినా ప్రభుత్వం కొంటుందన్నారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న రైతులు అధైర్యపడవద్దన్నారు. సీఎం జగనన్న రైతు పక్షపాతి అని అందరికీ తెలిసిందేనన్నారు. అన్నదాతలకు ఏ విధమైన నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని, ధాన్యం తడిచినా, మొలకెత్తినా చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆవేదన చెందవద్దని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.

మంచినీటి సమస్యల పరిష్కారానికి ట్యాంకుల నిర్మాణం

పెదపాడు: ఓహెచ్‌ఎస్‌ఆర్ నిర్మాణంతో ప్రజలకు మంచినీటి సమస్య తీరనుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని కొక్కిరపాడులోని ప్రజలకు సక్రమంగా నీరు అందించేందుకు కొక్కిరపాడు ఎస్సీ ఏరియాలో జల జీవన్ పథకంలో భాగంగా రూ.26లక్షల వ్యయంతో ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా పనులు చేపట్టనున్నారని చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల హైవే నుంచి కొక్కిరపాడు వెళ్లే రహదారిని అభివృద్ధి చేశామన్నారు. గ్రామంలో రెండు సచివాలయాలు, రెండు ఆర్‌బీకేలు, 2 వెల్‌నెస్ సెంటర్లు నిర్మించామన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని బలపర్చాల్సిన అవసరముందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీడీవో ఎస్ సూర్యకుమార్, వట్రపు కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలి



డ్వామా పీడీ రాముకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): ఉపాధి హామీ కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని వ్యవసయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ కోరారు. ఈ మేరకు శుక్రవారం డ్వామా పీడీ ఎ.రాముకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పనుల్లేని వ్యవసాయ కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ చట్టం ద్వారా అదనంగా పనులు కల్పించి వ్యవసాయ కూలీల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఉపాధి హామీ చట్టం పేదలకు వరంలా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని కొన్ని మండలాలలో పే స్లిప్పులు ఇవ్వకుండానే ఇస్తున్నట్టు బిల్లులు పెడుతున్నారని, ఇలాంటి అవినీతికి కొందరు మండల స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని విధుల నుంచి తొలగించాలని కోరారు. వీటిపై డ్వామా పీడీ రాము మాట్లాడుతూ అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మరో 10 రోజుల్లో ఉపాధి కూలీలకు బకాయి వేతనాలు విడుదల చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం, జిల్లా ఉపాధ్యక్షుడు తామా ముత్యాలమ్మ, ఎస్ మహంకాళీరావు, సహాయ కార్యదర్శి ఎం.సుధారాణి, జిల్లా నాయకులు ఎ.ప్రభాకర్, డి.దాసు, హోలీ మేరీ, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రన్ ఫర్ నేచర్ - సేవ్ ట్రీస్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

ఏలూరు (టూటౌన్) : సర్ సీఆర్ రెడ్డి కళాశాల ఎన్‌సీసీ విభాగం, 19 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో 76వ ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా సమాజ అవగాహన కోసం రన్ ఫర్ నేచర్ - సేవ్ ట్రీస్ ర్యాలీ నిర్వహించారు. గత సోమవారం నుంచి నిర్వహిస్తోన్న ఎన్‌సీసీ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ యం నవీన్ కుమార్, ఎన్‌సీసీ కాడెట్స్ ఉదయం 8 గంటలకు ర్యాలీ చేశారు. కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ కేఎస్ విష్ణుమోహన్, ప్రిన్సిపాల్ కేపి రామరాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏలూరు పోణంగి రోడ్డులోని రవితేజ అర్బన్ చైల్డ్ హోమ్‌లో ఐకారజు ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ పాజిటివ్ పిల్లలకు కళాశాల ఎన్‌సీసీ విభాగం తరుపున బస్తా బియ్యం, పండ్లు అందించారు. పలువురు ఎన్‌సీసీ క్యాడెట్స్ పాలుకున్నారు.

26, 27 తేదీల్లో విజయవాడలో మహాధర్నా

ఏలూరు (టూటౌన్): ఈ నెల 26, 27 తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు పిలుపు నిచ్చారు. ఏలూరు మార్కెట్ యార్డు కార్మికుల ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని, మోదీ, షా ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని కోరుతూ స్థానిక వీవీ నగర్ ఏరియాలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ చేపట్టే మహాధర్నా విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని, కార్మిక హక్కులు హరించే నాలుగులేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దూళ్ల వీరనాయుడు, ఘడసాల రమణ, పల్లి గంగరాజు, బి.వీరభద్రం, పాతాళ చిన్న అప్పారావు, సత్యనారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

జంగారెడ్డిగూడెం: పట్టణ ఇలవేల్పు శ్రీ చక్ర సహిత శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాత విరాళం అందించినట్లు మేనేజర్ చిటికెన రాంబాబు తెలిపారు. శుక్రవారం సందర్భంగా నిత్యపూజా కైంకర్యాలు, సాయంసంధ్యా హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజాన మాట్లాడుతూ దాత యార్లగడ్డ వెంకట రత్నకుమార్ ఆలయాభివృద్ధికి రూ.50,116లు విరాళంగా ఇచ్చినట్లు చెప్పారు. దాతను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

వైభవంగా ఉదయాస్తమాన సేవలు

జంగారెడ్డిగూడెం: గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో ఉదయాస్తమన సేవలు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు. ప్రధానార్చకుడు నల్లూరు రవికుమార్ ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగారెడ్డిగూడేనికి చెందిన మాదాసు నాగసుబ్బారావు దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉభయదారులకు స్వామివారి, అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

టి.నర్సాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నారని సహకార సంఘ చైర్మన్ పిన్నమనేని చక్రవర్తి అన్నారు. మక్కవారిగూడెం సొసైటీ వద్ద శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో సంఘ పర్సన్లు మందలపు మూర్తి, దాసరి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆచంట నాగమణి, శిరిమళ విష్ణు, సీతఊట సత్యనారాయణ పాల్గొన్నారు.